batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

24 సెప్టెంబర్ 2026
గురువారం

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

### రెండు బైకులు ఢీకొని భార్యాభర్తలు మృతి

కామారెడ్డి, బతుకమ్మ :రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన దుంపల బాలమణి (38), దుంపల రాజయ్య (45) బైక్‌పై కామారెడ్డి నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు.




2 లో

# ఉద్యోగులకు తీపికబురు

### రెండు డీఏల విడుదలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

### సీఎస్‌తో ఉద్యోగ జేఏసీ నాయకుల చర్చలు సఫలం

2 లో

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల (కరువు భత్యం) విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.సచివా లయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలమవడంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు డీఏలు ప్రభుత్వం అంగీకరించిన రెండు డీఏలలో ఒకటి 3.64 శాతం, మరొకటి 2.74 శాతం చొప్పున ఉద్యోగులకు అందనున్నాయి. రాష్ట్రంలో ఉద్యోగులకు రావాల్సిన డీఏలతో పాటు పదోన్నతులు, హెచ్ ఈఎస్ పై గత కొంత కాలంగా జేఏసీ ఆందోళనకు పిలుపునిచ్చిన విషయం తెల్సిందే. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం నుంచి పిలుపురావడంతో నిరసన కార్యక్రమాలకు తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెల్సిందే. ఉద్యోగులు చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతో జేఏసీ ప్రతినిధులతో సీఎస్ మంగళవారం సమావేశానికి సమాచారం అందించారు. అయితే ఈ నెల 22న సమావేశం జరుగకపో వడంతో దానికి బుధవారానికి వాయిదా వేశారు. ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరి జేఏసీ నేతలతో చర్చలు జరిపి ప్రభుత్వం రెండు డీఏలు చెల్లించేందుకు సుముఖంగా ఉందని ప్రకటించారు. మొదటి డీఏ రాబోయే అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనున్నారు. రెండో డీఏ వచ్చే ఏడాది ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేయనున్నారు. ఉద్యోగుల హెల్త్ కవరేజ్ (ఉద్యోగుల ఆరోగ్య పథకం) కోసం ప్రతి ఉద్యోగి జీతం నుండి నెలకు 500 మినహాయించే ప్రతిపాదనకు కూడా ఉద్యోగ సంఘాలు అంగీకరించాయి. మొత్తం ఐదు పెండింగ్ డీఏలలో ప్రస్తుతానికి ఈ రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించింది.

– హైదరాబాద్, బతుకమ్మ




### రిమ్స్‌లో చిన్నారుల మరణాలు

# ప్రభుత్వ హత్యలే..!

### దత్తత తీసుకున్న జిల్లాలో చిన్నారులు చనిపోతే ముఖ్యమంత్రికి వచ్చే తీరిక లేదా

### బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2 లో

ఆదిలాబాద్ రిమ్స్ లో జరిగిన ఘటన ప్రమాదవశాత్తు జరిగిన సంఘటననో, ప్రకృతి ప్రకోపం కారణంగానో జరగలేదని కేవలం ఈ కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన సంఘటనే అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన ప్రమాదాన్ని, బాధితులను ఆమె పరామర్శించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రిమ్స్ సంఘటన హృదయవిదాక రమైన సంఘటన అని, రోజులు కూడా నిండకముందే ఐదుగురు పసివాళ్లకు నిండు నూరేళ్లు నిండాయన్నారు. ఇదే మొదటి సంఘటన కాదు. ఈ హాస్పిటల్ లో గతేడాది 204 మంది, అంతకుముందు ఏడాది 174 మంది చిన్నారులు చనిపోయారన్నారు.

– ఆదిలాబాద్, బతుకమ్మ



### దాస్యం వినయ్ భాస్కర్ ఫోన్లో మాట్లాడిన

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్





హైదరాబాద్, బతుకమ్మ : ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల దాడిలో గాయపడిన నేపథ్యంలో, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం రాత్రి ఫోన్లో దాస్యం వినయ్ భాస్కర్ తో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించాలని, ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి "తమ్ముడు వినయ్.. ఉద్యమ నాటి గుర్తులను మళ్లీ గుర్తు చేశావు" అని కేసీఆర్ అన్నారు. కాగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సైతం వినయ్ భాస్కర్ ని ఫోన్లో పరామర్శించారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

3 లో

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశం

అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా

# రిమ్స్‌లో చిన్నారుల మరణాలు ప్రభుత్వ హత్యలే..!



ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు ఇక్కడ పరిస్థితులపై ప్రభుత్వం బేరీజు వేసుకోని చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల నుంచి హాస్పిటల్ కు వచ్చేందుకు సరైన రోడ్లు లేవన్నారు. ఏ రోజు పేపర్ చూసిన గర్భిణి మృతి,చిన్నారులు మృతి అనే వార్తలే ఉంటున్నాయని, ఈ పరిస్థితి గురించి వార్తలు రాసి కథనాలు ప్రచురించి మీడియా వాళ్లే విసిగిపోయారన్నారు. 150 మంది డాక్టర్లు ఉండాల్సిన చోట సగం మంది కూడా లేరని,నర్సులు సగం మందేనని, శానిటేషన్ సిబ్బంది 20 శాతం మాత్రమే ఉన్నారన్నారు. 150 ఏసీలు ఉంటే ఒక్క మెకానిక్ లేడని, ముగ్గురు ఎలక్ట్రీషియన్స్ మాత్రమే ఉన్నారని, ఆరోగ్యశ్రీ పథకం కింద 500 కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయన్నారు. ఈ సంఘటనకు హాస్పిటల్ సిబ్బంది గానీ పేషెంట్లది గానీ తప్పు కాదని ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న జిల్లా పరిస్థితి ఇలా ఉంటుందా అని, ఐదు మంది పిల్లలు చనిపోతే వచ్చి చూసేందుకు తీరక లేదా అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాల్లో తిరిగేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం ఉంటోందా అని మైనార్టీ,ఆదివాసీ పిల్లలు చనిపోతే చూసే టైమ్ కర్షిడా ముఖ్యమంత్రికి లేదా అని ప్రశ్నించారు. హెల్త్ మినిస్టర్ వచ్చి ఇక్కడ కనీసం గంటన్నర కూడా లేరని, ఆయన వచ్చి కలెక్టర్ తో సమీక్ష నిర్వహించలేదని,ఎక్స్ కర్షన్ కు వచ్చినట్లు వచ్చి వెళ్లారన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు పరిహారం కాదు ఫైన్ కట్టాలని,ప్రతి కుటుంబానికి రూ. 50 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వం చేసిన తప్పునకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు.ఒక్క రిమ్స్ లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్పిటల్స్ లో పరిస్థితులు బాగా లేవని,వరంగల్ ఎంజీఎంలో పై కప్పు కూలింది. నాగర్ కర్నూల్ లో ఎలుకలు కొరికి ఈసీజీ మెషీన్ పనిచేయటం లేదన్నారు. కచ్చితంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఫోరెన్సిక్ అడిట్ నిర్వహించాలని, రాష్ట్ర బడ్జెట్ లో హెల్త్ కోసం 10 శాతం బడ్జెట్ కేటాయిస్తామన్న ముఖ్యమంత్రి 5 శాతం మాత్రమే కేటాయిస్తున్నారని, దాంట్లో సగం జీతాలకే పోతుందని, ఇక మౌలిక సదుపాయాలకు ఆ నిధులు ఏం సరిపోతాయ్ అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో శిశు వులు,గర్భిణుల మరణాలు, వైద్య ఆరోగ్య సేవలపై మా పార్టీ తరపున అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని, కమిటీ సమగ్ర అధ్యయనం చేసి పరిష్కారాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనం

# నిర్వహించడం అభినందనీయం



**– ఎస్సై సతీష్**

కమ్మర్ పల్లి, బతుకమ్మ :మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని కమ్మర్ పల్లి ఎస్సై సీ. హెచ్ సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శాస్త్రానికి అనుగుణంగా, హిందూ సాంప్రదాయాలతో,ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించిన నిర్వాహకులను ఎస్సై ఘనంగా సన్మానించి సత్కరించారు. నిమజ్జన కార్యక్రమం లో డీజే శబ్దాలకు తావులేకుండా నాదస్వరం, డప్పు వాయి ద్యాలు, మంగళహారతులు, మహిళల కోలాటాలు, భక్తుల హరినామ స్మరణ, భజనలతో సంప్రదాయ బద్ధంగా ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం నిర్వహిం చారని అన్నారు."డీజేలకు దూరంగా ప్రతి ఒక్కరూ ఇదే విధంగా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించాలని ఎస్సై కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యూత్ సభ్యులు, మహిళలు, భక్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

రామారెడ్డి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న మరో బైక్ వారిని ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలమణి, రాజయ్యలను స్థానికులు కామారెడ్డి జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి చెందారు. మరో బైక్‌పై ఉన్న రాఘవేంద్ర, నరేందర్‌లకు కూడా గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ బొదిరె నాగమణి స్వామీ**





భీమ్ గల్, బతుకమ్మ :వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న గణేశా నిమజ్జనం కార్యక్రమాన్ని పట్టణంలోని నిర్వాహకులందరు శాంతియుతంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ బొదిరె నాగమణి స్వామీ కోరారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్లను చైర్మన్ మున్సిపల్ కమిషనర్ డి.గజానంద్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. మండలిల నిర్వాహకులు పోలీస్, విద్యుత్, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు

# ఉద్యోగులకు తీపికబురు

త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక కేబినెట్ ఆమోదం, జీవో వెలువడనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో డీఏల విడుదలకు అంగీకరించడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లతో ఆందోళనకు దిగిన జేఏసీ కేవలం రెండు డీఏలతో నిరసన కార్యక్రమాలు నిలుపుదల చేయడంపై ఉద్యోగులు మాత్రం అసంతృప్తితోనే ఉన్నారు.

## రన్నర్స్ డయేరియా అంటే ఏమిటి..

# ఇది ఎందుకు వస్తుంది.. ఏం చేయాలి..?



తీవ్రమైన వ్యాయామం లేదా పరుగు సమయంలో అక స్మాత్తుగా మల విసర్జనకు వెళ్లాలనే తొందర, కడుపులో నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు కొందరు క్రీడాకా రుల్లో కనిపిస్తాయి. ఇటీవల బీజింగ్‌లో జరిగిన హైరోక్స్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన క్రీడాకారిణి జొవానా వియెట్జిక్‌కు పరుగు మధ్యలో మల నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు రావడంతో ఈ అంశం చర్చనీయాం శమైంది. ఆమె ఆ తర్వాత కూడా కొంతసేపు పోటీలో కొనసాగినట్లు సమాచారం. ఈ ఘటనతో ఇతర క్రీడాకా రులు, ప్రేక్షకుల ఆరోగ్యం, పోటీ ప్రాంగణంలో పరిశు భ్రత వంటి అంశాలపై ప్రశ్నలు తలెత్తాయి. వ్యాయామం సమయంలో వచ్చే జీర్ణవ్యవస్థ సమస్యలు అంటువ్యాధి కారణంగా మాత్రమే వస్తాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.

### రన్నర్స్ డయేరియా అంటే..

పరుగు సమయంలో వచ్చే విరేచనాలు, కడుపు మంట లేదా మల విసర్జనకు తీవ్రమైన తొందరను రన్నర్స్ డయే రియాగా పిలుస్తారు. ఎక్కువసేపు లేదా అధిక తీవ్రతతో వ్యాయామం చేయడం, శరీరంలో నీరు తగ్గిపోవడం, వేడి, ఆందోళన, వ్యాయామానికి ముందు తీసుకునే కొన్ని ఆహారాలు, పానీయాలు ఇందుకు కారణం అవుతాయి. తీవ్రమైన వ్యాయామ సమయంలో శరీరం పనిచేస్తున్న కండరాలు, గుండె, ఊపిరితిత్తులకు ఎక్కువ రక్తాన్ని సరఫ రా చేస్తుంది. దీంతో జీర్ణవ్య వస్థకు వెళ్లే రక్తప్రసరణ తాత్కా లికంగా తగ్గుతుంది. పరుగు సమయంలో శరీరానికి పదేపదే కలిగే కుదుపులు, వ్యాయామ తీవ్రతలో ఆకస్మిక మార్పులు కూడా పేగుల కదలికలను పెంచి మల విసర్జనకు తొందర కలిగిస్తాయి. అయితే వ్యాయా మం త ర్వాత వచ్చే ప్రతి విరేచనాన్ని కేవలం వ్యాయామం వల్లేనని భావించకూడదు.

### పరిశుభ్రత సమస్యలు వచ్చే చాన్స్..

పెద్ద స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో అనేక మంది ఒకే ప్రాంగణం, వ్యాయామ పరికరాలు, నీటి కేంద్రాలు, ఇతర సౌకర్యాలను ఉపయోగిస్తారు. మల పదార్థం సామూ హి కంగా ఉపయోగించే ప్రదేశంలో పడితే పరిశుభ్రత సమ స్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అయితే వ్యాయామం వల్ల వచ్చే మల విసర్జన సమస్యకు, అంటువ్యాధి వల్ల వచ్చే విరేచనాలకు తేడా ఉంది. కలుషితమైన ఆహారం లేదా నీరు, సరైన చేతుల పరిశుభ్రత పాటించకపోవడం వల్ల కూడా విరేచనాలు, వాంతులు వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల పోటీల్లో ఆహారం, నీటిని జా గ్రత్తగా ఎంచుకోవడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడు క్కోవడం, ఇతరులతో సీసాలు లేదా ఆహార పరికరాలను పంచుకోకపోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశం
## అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓలతో కీలక అంశాలపై సమీక్ష జరిపారు. ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ కార్యాచరణతో సన్నద్ధం కావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల కల్పనతో పాటు, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గుర్తించిన గిడ్డంగులు, ఫంక్షన్ హాళ్లు, ఆయా ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. కాగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. మ్యాపింగ్ కాని వారికి, పేర్లు ఇతర వివరాలలో వ్యత్యాసం ఉన్న వారికి ఇంకనూ నోటీసులు జారీ చేయకపోతే తక్షణమే అందించాలని, నోటీసులు ఇచ్చిన వారి హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే వారం నాటికి ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకుండా అన్నింటినీ పరిష్కరించాలని గడువు విధించారు. 8274 డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి కాగా, ఇప్పటికే వాటిలో 6713 ఇళ్ళ కేటాయింపులు పూర్తయ్యాయని, మిగిలిన 1561 ఇళ్ళను కూడా వారం వ్యవధిలో లబ్దిదారులకు లాటరీ పద్ధతిన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా కేటాయింపులు జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

### మైనారిటీ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించాలి

మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అబ్దుల్ హమీద్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం కింద జిల్లాకు 19.98 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించగా, 7.79 కోట్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ జరిగిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల విషయంలోనూ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# గణపతి శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలో వినాయకుడి శోభాయాత్రకు అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి లలితా మహల్,గాంధీ గంజ్, నెహ్రూ పార్క్,గాంధీ చౌక్,పవన్ టాకీస్,గాజుల్ పేట్, పెద్ద బజార్, గోల్ హనుమాన్ మీదుగా వినాయకుల బావి వరకు శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరులో నిర్వహించే గణపతి శోభాయాత్ర ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. సుమారు వందేళ్లుగా అనంత చతుర్దశి (ఈ నెల 25న)న ప్రత్యేక రథంలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని,విద్యుత్,కార్పొరేషన్,పబ్లిక్ హెల్త్,పోలీసు శాఖల సమన్వయంతో పూర్తి



ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, అవసరమైన చోట బీటీ రోడ్ల నిర్మాణం, వినాయకుల బావి వద్ద సౌకర్యాలు పరిశీలించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి,కార్పొరేషన్ కమిషనర్ దిలీప్



కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్, శ్రీనివాస్, మరావర్ కృష్ణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్ పేట్ గ్రామంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ఆర్మూర్, బతుకమ్మ : ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట్ గ్రామంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,బాలల విద్య హక్కు పరిరక్షణ, బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించే లక్ష్యంతో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, చైల్డ్ లేబర్ ప్లాట్‌ఫారం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించి, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలను పనుల్లోకి కాకుండా పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభ్యాసానికి ప్రతి కుటుంబం సహకరించాలని, బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామస్థులందరూ భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, గోవింద్ పేట్ సర్పంచ్ అప్పల గణేష్, అంగన్‌వాడీ టీచర్, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు , గ్రామ ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి బాలుడికి విద్య హక్కు కల్పించడం బాలల భవిష్యత్తును విద్య ద్వారానే నిర్మించవచ్చనే సందేశాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేశారు. గ్రామస్థులు కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీశైలం మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామస్థాయిలో నిరంతరం అవగాహన




కార్యక్రమాలు నిర్వహిస్తూ బడిబయట ఉన్న ప్రతి చిన్నారిని తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతిని ధులకు, అధికారులు, ఉపాధ్యాయు లు విద్యార్థుల కు సంస్థ తరఫున కృతజ్ఞత లు తెలిపారు.

# వినయ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిక్లి ఉపసర్పంచ్ ల ఫోరం

మాక్లూర్, బతుకమ్మ :ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డికి మాక్లూర్ ఉప సర్పంచ్ ల ఫోరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం వినయ్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఆర్మూర్ లో జరిగిన బర్త్ డే వేడుకల్లో మాక్లూర్ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ లు పాలొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ అరీఫ్, మండలంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.



# ఐ.టీ టవర్‌ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ.టీ టవర్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఐ.టీ టవర్ కేంద్రంగా కొనసాగుతున్న వివిధ కంపెనీల వివరాలను, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 13 కంపెనీలలో 380 మంది వరకు పని చేస్తున్నారని టీ.జీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ శివ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కంపెనీల నిర్వాహకులను, అందులో పని చేస్తున్న ఐ.టీ ఉద్యోగులను కలిసి స్థానికంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీయగా, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ కంపెనీలు స్థానికంగా నెలకొల్పేలా చూడాలని, తద్వారా ఈ ప్రాంత యువతకు స్థానికంగా మరింత ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేందు కు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. వినూత్న ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్ట్ అప్ కంపెనీలకు ఐ.టీ టవర్ చక్కటి వేదికగా నిలుస్తుందని, దీనిని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట టీ.జీ.ఐ.ఐ.సీ ఏ.ఈ శివకృష్ణ ఉన్నారు.

# గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల 2026-27 విద్యాసంవత్సరం స్పాట్ అడ్మిషన్స్ కోసం ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 24,25వ తేదీలలో లోకల్ విద్యార్థులు ఒరిజినల్ ఎస్సెస్సీ, ఇంటర్ మార్క్ మెమోలు, టిసి, కులం, ఆదాయం, ప్రత్యేక కేటగిరీ సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి కళాశాలోనే దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 26వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని,నాన్ లోకల్ విద్యార్థులు 28,29 తేదీలలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. వారికి 30వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, స్పాట్ అడ్మిషన్ పొందినవారు పూర్తి ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. స్కాలర్ షిప్ అర్హత ఉండదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బి.కాం సీ.ఏ 1, టాక్సేషన్ 1, మల్టీబుల్ డిసబిలిటీ చొప్పున బి.కాం లో 2 ఖాళీలు ఉన్నాయి. బిసిఏ లో ఆటిజం ఫిమేల్ 1, బిఏ ఇంగ్లీష్ మీడియం లోకో డిసబిలిటీ ఫిమేల్ 1, మల్టీబుల్ డిసబిలిటీ 1 , బిఏ స్పెషల్ ఆటిజం ఫిమేల్ 1 ,బిఏ తెలుగు మీడియం బి.సి.బి. ఫిమేల్ 1 చొప్పున బిఏలో మొత్తం 4 ఖాళీలు ఉన్నాయన్నారు. బిఎస్సీ డిజిటల్ ఎలక్ట్రానిక్స్ లో బ్లైండ్నెస్ ఫిమేల్ 1, బిఎస్సీ హెల్త్ కేర్ లో మల్టీబుల్ డిసబిలిటీ జనరల్ 1, ఫిమేల్ 1, ఆటిజం 1 చొప్పున 3 ఖాళీలు ఉన్నాయి. బిఎస్సీ లైఫ్ సైన్సు లో డెఫ్ హియరింగ్ జనరల్ 1, ఫిమేల్ 1, లోకో జనరల్ 2, ఫిమేల్ 1, ఆటిజం జనరల్ 1, ఆటిజం ఫిమేల్ 1,మల్టీబుల్ డిసిబిలిటీ జనరల్ 2, ఫిమేల్ 1 చొప్పున మొత్తం లైఫ్ సైన్సులో 10 ఖాళీలు ఉన్నాయన్నారు. బిఎస్సీ ఆనర్స్ ఎస్సీ జనరల్ 4, ఎస్టీ జనరల్ 3, ఫిమేల్ 1,ఎన్సిసి జనరల్ 1, క్యాప్ ఫిమేల్ 1, లోకో ఫిమేల్1, మల్టీబుల్ డిసబిలిటీ ఫిమేల్ 1,ఈసీ ఫిమేల్ 1, డెఫ్ హియరింగ్ జనరల్ 1చొప్పున 14 ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. రిజర్వేషన్ ఆధారంగా ఖాళీలు నింపబడుతాయని, అభ్యర్థులు లేని పక్షంలో నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయన్నారు. పూర్తి వివరాలకు కళాశాలను సంప్రదించా లని తెలిపారు.

# తడపాకల్ స్కూల్ లో హెచ్‌పివి వ్యాక్సిన్ అందజేత

## మెడికల్ ఆఫీసర్ రక్షిత

ఏర్గట్ల,బతుకమ్మ: తడపాకల్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు బుధవారం రోజున 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడమైనది. ఇది గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండడానికి హ్యూమన్ పాపిలోమా వైరస్ బారిన పడకూడదని హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రక్షిత, మరియు పీహెచ్ అండ్ ఇందిర, మరియు ఏఎన్ఎం వీణ మహేశ్వరి మరియు పండరి మోహన్ పాల్గొన్నారు.



# అధ్యాపకులు విద్యార్థులకు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

## ఇంటర్ విద్య అధికారి రవికుమార్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అధ్యాపకులకు,విద్యార్థులకు ఇకనుండి ఖచ్చితంగా ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్.ఆర్.ఎస్) అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. ఉదయం తొమ్మిదిన్నరకు, సాయంత్రం నాలుగు గంటలకు అధ్యాపకులు, విద్యార్థులు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ వేయాల్సి ఉంటుందని అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఈవో మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిని, విద్యార్థుల అటెండెన్స్ ఫేస్ రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ప్రతిరోజు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే అధ్యాపకులకు తప్పనిసరిగా ఈ నియమాన్ని ఇదివరకు అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.కళాశాలలు ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నందున ప్రతి కళాశాలలో ఇది వరకే రెండు యూనిట్ టెస్ట్ లు పూర్తి చేయడం జరిగిందని, మూడవ యూనిట్ టెస్ట్ నిర్వహించడంతో పాటు అర్ధ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలలో అన్ని రికార్డులను ఫైళ్లను క్రమ పద్ధతిలో నిర్వహించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులు గుర్తించి వారిని కనీసం పాస్ మార్కుల కోసమైనా సిద్ధంగా ఉండేట్టు ప్రిన్సిపాల్ అధ్యాపకులకు తగిన సూచనలు చేయాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. అలాగే ఈనెల 26వ తేదీ వరకు అన్ని జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు చేసుకునేందుకు మరోసారి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇంకా మిగిలిపోయిన విద్యార్థుల అడ్మిషన్లను చేయాలని, ఇతర అన్ని అడ్మిషన్ ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీ వరకు సమయం ఉందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి స్పష్టం చేశారు.అలాగే ఇప్పటికే అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ శాలలు సిద్ధంగా



ఉన్నాయని తరగతుల ప్రారంభించేం దుకు ప్రయోగశాలలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల సమస్యలు పరిష్కరించి అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. దీనికోసం అవసరమైన కళాశాలల ప్రిన్సిపాల్ లు తమ ప్రతిపాదనలు జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయానికి పంపాలని సూచించారు.అలాగే ఇంకా “యుడైస్” పూర్తికాని విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.

## శ్రీ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీ సాయిచైతన్య, అదనపు కలెక్టర్ భుజంగా రావ్ లు పాల్గొన్నారు. మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. అన్నదానంలో స్నేహా సొసైటీ , గ్రేసీ ఆర్గనైజషన్ విధ్యార్థులు, అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, అసిస్టెంట్ కలెక్టర్ సురేష్, ప్రోబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్, డీఎంహెచ్ వో రాజశ్రీ, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజనకాలనీలో వినాయకుడి పూజలో గడుగు గంగాధర్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నాగారం బహుజన కాలనీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో గణపతి మండం వద్ద అన్నదాన కార్యక్రమానికి వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గడుగు గంగాధర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇళ్లను శాశ్వత గృహాలుగా మార్చి,నాగారం బహుజన కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై మంత్రి కూడా ఇటీవల హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన కాలనీ అధ్యక్షులు మారుతి,ట్రాన్స్ జెండర్స్ నాయకులు గంగా, జరినా, రక్ష, మహబూబ్, దశరథ్, సాహెబ్ రావు, రమ తదితరులు పాల్గొన్నారు.



# తాళ్ళరాంపుర్ లో గ్రామ అభివృద్ధి కమిటీ అరాచకం

### 49 కుటుంబాల సామాజిక బహిష్కరణ

### జిల్లా పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



ఏర్గట్ల, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన 39?గౌడ కుటుంబాలను, 10?దళిత కుటుంబాలను గ్రామ అభివృద్ధి కమిటీ సామాజికంగా బహిష్కరణ చేసింది. ఈ విషయం బాధితులు నిజామాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. ఈ నెల 22న గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సాంఘిక గ్రామ బహిష్కరణ చేశారని జిల్లా పోలీసు కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో విన్నవించుకున్నారు. గ్రామం మొత్తం మంగళవారం నాటి నుంచి బహిష్కరణ చేసిన కుటుంబాలకు సహాయ నిరాకరణ చేస్తూ ఎవరు కూడా మాట్లాడకుండా గ్రామంలో గల కిరాణా కొట్టులలో సరుకులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధి కమిటీ ఆంక్షలు విధించిందన్నారు. ఎవరైనా వారు చెప్పిన మాటను వినకుండా?వారితో మాట్లాడినా, ?సరుకులు ఇచ్చిన వారికి 25 వేల రూపాయల జరిమానా విధిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదేశించారు. గ్రామాభివృద్ధి కమిటీ వారు ఏ క్షణమైనా దాడి చేసే అవకాశం ఉందని కమీషనర్ కి తెలియజేశారు. ఈ గ్రామ బహిష్కరణకు ప్రధాన కారకులుగ్రామ అభివృద్ధి కమిటీ బాధ్యులతో పాటు ఆవుల దేవన్న, ఇట్టేడి రాజకుమార్ రెడ్డి, నాగులపల్లి అంజిరెడ్డి,?క్యాతం దేవేందర్,క్యాతం గంగాధర్ తుమ్మల ఆనంద్, తమ్మడి రాజేష్,పోతుగంటి ఊషన్నపలువురు ఉన్నారని ఫిర్యాదులో విన్నవించుకున్నారు. బహిష్కరణకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి వారిపై చర్యలు తీసుకొని?మళ్లీ గ్రామంలో ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా?మాకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ తాళ్ళరాంపూర్ బాధిత గౌడ కుటుంబాలు?బాధిత, దళిత కుటుంబాలు వారు వాపోయారు.

### ఏడాదిలో రెండవసారి. . .

### జిల్లా జడ్జి చట్టంపై అవగాహన కల్పించిన వెనక్కి తగ్గని వీడీసీ

ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై సామాజిక బహిష్కరణ విధించడం సర్వసాధారణమైంది. కల్లుగీత వృత్తిని కలిగిన గౌడ కులస్తులు ఊరి మీదకు (వీడీసీ)కి ఏడాదికి కొంత మొత్తం పేరిట డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చాలా రోజుల నుంచి ఉంది. అయితే గౌడ కులస్తులు వీడీసీకి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇది వరకు గతేడాది కూడా సామాజిక బహిష్కరణకు గురి చేశారు. వారితో పాటు కల్లుగీత వృత్తిని చేస్తున్న దళిత కుటుంబాలను కూడా వీడీసీ సామాజిక బహిష్కరణకు గురి చేసింది. గతేడాది వీడీసీ నిర్వాకంపై పోలీసులు కేసు నమోదు చేయగా జిల్లా న్యాయమూర్తి స్వయంగా తాళ్ళరాంపూర్ లో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చట్టాన్ని చేతులోకి తీసుకుంటే కఠిన శిక్షలు తప్పవని వీడీసీకి మందలించారు. అయినప్పటికీ వీడీ సీ మరోసారి సామాజిక బహిష్కరణ చేయడం చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని చేతులోకి తీసుకున్న వీడీసీపై, ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

## రాందేవ్ బాబా వద్ద యోగ ఉపాధ్యాయ శిక్షణకు బయలు దేరిన యోగా శిక్షకులు

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని మహర్షి పతంజలి యోగా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో అసిస్టెంట్ యోగ కోర్సు ను పూర్తిచేసి ప్రిన్సిపల్ యోగ శిక్షణ కొరకు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యోగ గురువు రాందేవ్ బాబా ఆధ్వర్యంలో బుధవారం 4 మంది హరి ద్వార్ పతంజలి యోగ పిట్ కు బయలుదేరి వెళ్లారు. ఇందులో చిదుర మహిపాల్, అడప శంకర్ , నరేందర్ , గాండ్ల సాయన్న తదితరులు వెళ్లడం జరిగింది. ఈ శిక్షణ ఈ నెల 25 నుంచి 29 వరకు కొనసాగుతుందని యోగ మాస్టర్ డాక్టర్ విశ్వనాథ్ మహాజన్, బాలరాజ్, బెజగం వెంకటేశం గుప్తా , కె.వి మోహన్, గబలే పురుషోత్తం ఒక ప్రకటనలో తెలియజేశారు



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తులను తహసీల్దార్‌కు అందజేసిన సర్పంచ్..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గురించి ఈ నెల 21 వ తేదీన గ్రామసభ నిర్వహించారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో కొందరు అనర్హుల పేర్లు నమోదు అయ్యాయని, గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కులసంఘాల వారీగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక చేయాలనీ కోరారు. దీంతో కుల సంఘాల వారు మీటింగ్ ఏర్పాటు చేసుకుని అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించారు. కుల సంఘాల వారు సమర్పించిన దరఖాస్తులను ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుధవారం రోజున తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తారాబాయికి అందజేశారు. ఈ జాబితాను తహసిల్దార్ పరిశీలించి అర్హులైన వారి పేర్లను మూడు ప్రధాన కూడలీల వద్ద అతికించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. దరఖాస్తులను అందజేసిన వారిలో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్, తాటిపాముల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ-మెయిల్ హ్యాకింగ్‌తో

## భారీ సైబర్ మోసం

### సత్వరమే స్పందించి

### రూ.7.33 లక్షలు రికవరీ చేసిన పోలీసులు

మెదక్, బతుకమ్మ : మనోహరాబాద్‌కు చెందిన ఎంఎల్ఆర్ ఆటో లిమిటెడ్ సంస్థ అధికారిక ఈ-మెయిల్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు,బ్యాంకు ఖాతా వివరాలు మారాయని నమ్మించి రూ.17.20 లక్షలు బదిలీ చేయించారు. బాధితుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన పోలీసులు,బ్యాంకులతో సమన్వయం చేసుకుని రూ. 7,33,278 నిలుపుదల చేసి చట్టపరమైన ప్రక్రియ అనంతరం సంస్థకు తిరిగి అందజేశారు.

పోలీసుల సత్వర స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ ప్రతినిధులు బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాలపై కీలక సూచనలు చేశారు. ఈ-మెయిల్ ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ తప్పనిసరిగా ఉపయోగించాల న్నారు. బ్యాంకు ఖాతా లేదా చెల్లింపు వివరాల్లో మార్పులు కోరుతూ వచ్చే మెయిల్స్/వాట్సాప్ మెసేజ్‌లను ముందుగా నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలన్నారు. అనుమానాస్పద లింకులు,అటాచ్‌మెంట్లు ఓపెన్ చేయరాదని, ఓటీపీ , పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు. పెద్ద మొత్తంలో నగదు బదిలీ చేసే ముందు అకౌంట్ నంబర్ సరిచూసుకోవా లన్నారు. సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలన్నారు.

# ఉద్యోగస్తుల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

## డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు

వేల్పూర్, బతుకమ్మ : ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల దశల వారి పోరాట కార్యక్రమాన్ని ప్రకటించి ఉద్యమిస్తామని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.దాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేల్పూర్ మండలంలో సభ్యత్వ నమోదులో భాగంగా వివిధ పాఠశాలలను పర్యటించి పాఠశాలల్లో ఏర్పాటైన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తన మేనిఫెస్టోలో పేర్కొన్న సమస్యలలో ఒకటైన సిపిఎస్ రద్దు,మెరుగైన ఫిట్మెంట్తో పిఆర్ సి అమలు, క్రమం తప్పకుండా కరువు భత్యం విడుదల,పెండింగ్ బకాయిల చెల్లింపులు మొదలైన సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళుగా విస్మరించారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవ డంతో అనివార్యంగా టీజీఇ జెఎసి దశల వారి ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని మొదటి దశలో గత నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో వేలాది మందితో ధర్నాల నిర్వహించామని, రెండవ దశ చలో హైదరాబాద్ ఈనెల 10న నిర్వహించవలసి ఉండగా ఒక్కరోజు ముందు చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు ఉద్యోగ సంఘ నాయకులతో నాటకీయంగా చర్చలు జరిపి తక్షణమే పిఆర్సి కమిషన్ చైర్మన్ శివశంకర్ నుండి రిపోర్టు తెప్పిస్తామని చెప్పి కాలయాపన చేశారన్నారు. కేవలం రెండు డీఏలు ప్రకటించి



మిగతా డిమాండ్లు తక్షణ పరిష్కారం కొరకు హామీ పడిన దానికి కట్టుబడకపోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 13 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను నమ్మించి మోసగించినట్లు అయిందని, చర్చల పేరిట మూడుసార్లు తేదీలు మారుస్తూ ప్రభుత్వం దోబూచులాడుతున్న వైఖరి సరైంది కాదని తక్షణమే ప్రభుత్వం హామీ పడిన సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పి. దాస్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాసరి పెంటన్న, అధ్యక్షులు బాలయ్య,జిల్లా కార్యదర్శి షేక్ మదర్, మండల నాయకులు గంగ నరసయ్య పాల్గొన్నారు.

## జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఏర్గట్ల,బతుకమ్మ: మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి సహకారంతో నాగేంద్రనగర్ గ్రామంలో మార్క పర్శ గౌడ్ కు 22,500/ రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కు ను గ్రామ సర్పంచ్ సందే రంజిత్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన సల్వాల సంధ్య, రేండ్ల శ్రావణి కి మరియు దోశీచంద గ్రామానికి చెందిన మండలోజు శ్రీనివాస్ కు సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేండ్ల రమేష్, మునీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్లూరి సాంసన్ కార్యకర్తలు బొల్లి దావీదు,జంగా దామోదర్,షేక్ జమాలుద్దీన్,బొ డరాజు, జంగా కుర్వాల్ తదితరులు పాల్గొన్నారు.ఇట్టి సందర్భంగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వార తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినందుకు గాను నాగేంద్ర నగర్ గ్రామ సర్పంచ్ సందే రంజిత్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి మార్కపర్శగౌడ్,కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిమజ్జన వేడుకల్లో డీజేలకు ఎటువంటి అనుమతి లేదు

## ధర్మారావుపేట్ అమర్లబండ గ్రామాల్లో గణేష్ మండపాలని నిర్వాహకులపై కేసులు నమోదు

సదాశివ నగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా డీజేలకు ఎటువంటి అనుమతి లేదని పోలీసులు ముందస్తుగా స్పష్టంగా తెలియజేసినప్పటికీ పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలను వినియోగించిన ఘటనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.ధర్మారావుపేట, అమర్లబండ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమతులు లేకుండా డీజేలను వినియోగించడంతో డీజేలను సీజ్ చేయడంతో పాటు, డీజే ఆపరేటర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.అదేవిధంగా, పోలీసుల సూచనలు, నిబంధనలను ఉల్లంఘిస్తూ డీజేలను ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులు (ఆర్గనైజర్లు), వారికి సహకరించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయడం జరిగింది.ప్రజలు, గణేష్ మండ పాల నిర్వాహకులు, నిమజ్జన నిర్వాహకులు పోలీసులు జారీ చేసిన నిబంధనలు, సూచనలను తప్పని సరిగా పాటించి, శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని పోలీసులు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు లేదా ఇతర శబ్ద పరికరాలను వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడ తాయని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ హేచ్చరించారు.



# 27న బాన్సువాడలో జాతీయ ఐక్యతా సదస్సు నిర్వహణ.

## ఆహ్వాన పత్రికలు అందజేసిన నిర్వాహకులు.



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో జాతీయ ఐక్యత, పరస్పర సోదరభావం, మత సామరస్యాన్ని పెంపొందించే లక్ష్యంతో జాతీయ ఐక్యతా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ సదస్సు సెప్టెంబర్ 27న ఆదివారం సాయంత్రం 7 గంటలకు బాన్సువాడ మార్కెట్ యార్డు గంజ్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముఫ్తీ ఉమర్ ఆధ్వర్యంలోని ఆహ్వాన బృందం వివిధ వర్గాల ప్రముఖులకు అందజేస్తూ కార్యక్రమానికి ఆహ్వానిస్తోంది.హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ మత పెద్దలు, ఉలేమాలు, సామాజిక ప్రముఖులు తదితరులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.గంగా--జమునా తహజీబ్, సోదరభావం, శాంతి, మత సామరస్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సదస్సుకు బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన విద్యుత్ శాఖ అధికారులు...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం(ఆర్) గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 1.3 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను బుధవారం విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సౌర ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కొరకు సోలార్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజేశ్వర్, డిఈటి వెంకటరమణ, డీఈ ముకార్, ఏఎన్ఈ నవీన్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ నవీన్, గిరిదర్, ఎలే ఐ రాజేశం, లైన్ మెన్ ఎన్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంది

## జుక్కల్ ఏమ్మెల్యే లక్ష్మి కాంతారావు



బిచ్కుంద, బతుకమ్మ : బిచ్కుంద మండల కేంద్రంలోని బాలికల పాఠశాల (జీ హెచ్ స్ )లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొని, ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తులను తహసీల్దార్ కు అందజేసిన సర్పంచ్..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గురించి ఈ నెల 21 వ తేదీన గ్రామసభ నిర్వహించారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో కొందరు అనర్హుల పేర్లు నమోదు అయ్యాయని, గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల సంఘాల వారీగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక చేయాలనీ కోరారు. దీంతో కుల సంఘాల వారు మీటింగ్ ఏర్పాటు చేసుకుని అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించారు. కుల సంఘాల వారు సమర్పించిన దరఖాస్తులను ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుధవారం రోజున తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తారాబాయికి అందజేశారు. ఈ జాబితాను తహసిల్దార్ పరిశీలించి అర్హులైన వారి పేర్లను మూడు ప్రధాన కూడలీల వద్ద అతికించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. దరఖాస్తులను అందజేసిన వారిలో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్, తాటిపాముల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాందేవ్ బాబా వద్ద యోగ ఉపాధ్యాయ శిక్షణకు బయలు దేరిన యోగా శిక్షకులు



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని మహర్షి పతంజలి యోగా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో అసిస్టెంట్ యోగ కోర్సును పూర్తిచేసి ప్రిన్సిపల్ యోగ శిక్షణ కొరకు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యోగ గురువు రాందేవ్ బాబా ఆధ్వర్యంలో బుధవారం 4 మంది హరిద్వార్ పతంజలి యోగ పిట్ కు బయలుదేరి వెళ్లారు. ఇందులో చిదుర మహిపాల్, అడప శంకర్ , నరేందర్ , గాండ్ల సాయన్న తదితరులు వెళ్లడం జరిగింది. ఈ శిక్షణ ఈ నెల 25 నుంచి 29 వరకు కొనసాగుతుందని యోగ మాస్టర్ డాక్టర్ విశ్వనాథ్ మహాజన్, బాలరాజ్, బెజగం వెంకటేశం గుప్తా , కె.వి మోహన్, గబలే పురుషోత్తం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## చెక్ బౌన్స్ కేసులో దీపక్ పటేల్‌కు ఆరు నెలల జైలుశిక్ష

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :చెల్లని చెక్ బ్యాంక్ చెక్ ని ఇచ్చిన కేసులో దీపక్ పటేల్ కు ఆరు నెలల సాదారణ జైలుశిక్ష విదిస్తూ ఆర్మూర్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సరళ రాణి బుధవారం తీర్పు చెప్పారు. నందిపేట్ మండల కేంద్రానికి చెందిన బుద్ధ సాయన్న కు నిజామాబాద్ నగరంలోని నిషిత డిగ్రీ కళాశాల దగ్గర నివాసముండే దీపక్ పటేల్ కు వ్యక్తిగత పరిచయం ఉన్నది.ఈ నేపథ్యంలో దీపక్ పటేల్ తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం మూడు లక్షల రూపాయల అప్పు కావాలని కోరడంతో సాయన్న డబ్బులను ఇచ్చి పూచికత్తుగా పోస్ట్ డేటెడ్ చెక్ ను కోరాడు. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట బ్రాంచ్ బరోడా బ్యాంక్ బ్యాంక్ ఖాతా కు చెందిన తన చెక్ ను ఇచ్చాడు.కొన్ని నెలలు గడిచిన తరువాత అప్పు విషయమై సాయన్న గుర్తు చేయగా దీపక్ పటేల్ వాయిదాలు వేస్తు పోయాడు. ఒక సందర్భంలో పోస్ట్ డేటెడ్ చెక్ ను ఇచ్చాను కదా బ్యాంక్ ప్రెజెంట్ చేసుకొమ్మని కోరడంతో ఆయన నందిపేట్ లోని ఆంధ్ర బ్యాంక్ బ్రాంచ్ లో గల తన ఖాతాలో జమ చేయమని 2021,ఏప్రిల్ 25 న బ్యాంక్ అధికారులకు అందజేశారు.నందిపేట్ ఆంధ్ర బ్యాంక్ అధికారులు బరోడా బ్యాంక్ అధికారులతో ఆన్ లైన లో సంప్రదించగా పటేల్ బ్యాంక్ ఖాతాలో మూడు లక్షలకు సరిపడినంత నగదు నిల్వలు లేనందున బ్యాంక్ చెక్ ను తిప్పి పంపారు.కోర్టు నేర న్యాయ విచారణలో చెక్ బౌన్స్ అనే నేరం రుజువు కావడంతో దీపక్ పటేల్ కు ఆరు నెలల సాదారణ జైలుశిక్ష విదిస్తూ జడ్జి సరళ రాణి తీర్పు వెలువరించారు.నష్ట పరిహారంగా మూడు లక్షల రూపాయలు చెల్లించాలని తీర్పులో ఆమె పేర్కొన్నారు.

## ఆటో బోల్తా.. యువతి మృతి




బాన్సువాడ బతుకమ్మ :బాన్సువాడ మండలం కొయ్యగుట్ట వద్ద ఆటో బోల్తాపడిన ఘటన లో సింగీతం గ్రామానికి చెందిన కంచం ఇందు (21) మృతి చెందింది. బుధవారం మధ్యాహ్నం సింగీతం నుంచి బాన్సువాడకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ఆటో డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి బోల్తాపడినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలైన ఇందును బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు బాన్సువాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సుద్దులం గ్రామ సర్పంచ్ హేమలత రెడ్డిని బర్తరఫ్ చేయాలని

# ధర్మ సమాజ్ పార్టీ నాయకుల డిమాండ్

**దళిత ఉపసర్పంచ్ నరేష్ కు న్యాయం చేయాలని డీఆర్‌వోకు వినతి పత్రం**

**సర్పంచ్ హేమలత అధికార దుర్వినియోగం పై విచారణ చేపట్టాలి**



నిజామాబాద్ , బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దులం గ్రామ సర్పంచ్ తీనేటి హేమలత ను సర్పంచ్ పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. బుధవారం సుద్దులం గ్రామ ఉపసర్పంచ్ నరేష్ తో పాటు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ తో పాటు నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ ను కలవడానికి వెళ్లడంతో జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల డిఆర్ఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక అయిననాటి నుండి ఇప్పటివరకు దళిత ఉపసర్పంచ్ నరేష్ ను రెడ్డి అహంకారంతో సర్పంచ్ హేమలత రెడ్డి, ఆమె భర్త లక్ష్మారెడ్డి ఇద్దరు మానసికంగా వేధిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అండదండలతో అవినీతికి పాడుతున్నారని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ అన్నారు. డిచ్పల్లి మండలం సుద్దులం గ్రామ సర్పంచ్ హేమలత రెడ్డి పై, ఆమె భర్త లక్ష్మణ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అయినా ఇప్పటివరకు రిమాండ్ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఉపసర్పంచ్ నరేష్ ను గత కొన్ని నెలలుగా మాసికంగా బాధపడుతూ, తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టినారని ఆరోపించారు. సుద్దులం ఉపసర్పంచ్ నరేష్ కు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని అన్నారు. సర్పంచ్ పై సుద్దులం గ్రామ పాలకవర్గం అధికార దుర్వినియోగం చేస్తుందని జిల్లా గ్రామపంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన ఇంతవరకు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సర్పంచ్ హేమలత, ఆమె భర్త లక్ష్మారెడ్డి అధికార దుర్వినియోగం చేసిన అధికారులు పట్టించకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే భూపతి రెడ్డి రెడ్డి సామాజక వర్గానికి చెందిన చెందడంతో రెడ్డి సర్పంచికి సాయం చేస్తున్నారని అన్నారు. దళిత ఉపసర్పంచ్ ని పదవి నుండి తొలగించడానికి రూరల్ ఎమ్మెల్యే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సుద్దులం గ్రామ సర్పంచ్ హేమలత రెడ్డి, ఆమె భర్త లక్ష్మణ్ రెడ్డి లు చేస్తున్న అవినీతిపై, అధికార దుర్వినియోగం పై పారదర్శకంగా విచారణ చేపట్టాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ సుమన్ డిమాండ్ చేశారు. వెంటనే సుద్దులం సర్పంచ్ హేమలతను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని, ధర్మసమాజ్ పార్టీ, బీసీ,ఎస్టీ, ఎస్సీ జేఏసీ తరపున ధర్నాలు,పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, బీసీ ఎస్టీ, ఎస్టీ జేఏసీ నాయకులు, సుద్దులం గ్రామ ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో టీజీ ఈజేఏసీ చర్చలు విఫలం

**4 ప్రధాన డిమాండ్లపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**24న అత్యవసర రాష్ట్ర విస్తృత స్థాయి టీజీ ఈ జేఏసీ సమావేశం**

హైదరాబాద్, బతుకమ్మ : ఉద్యోగ, ఉపాధ్యాయ గెజిటెడ్ పెన్షనర్ కార్మికసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ ఉద్యోగులు ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతిపాదించిన నాలుగు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ తో బుధవారం సచివాలయంలో జరిగిన చర్చలు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం లేకుండానే ముగిశాయని టీజీ ఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు తెలిపారు.గత మే 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీజీజేఏసీ సెప్టెంబర్ 10న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ మేరకు వాయిదా వేసిన విషయం తెలిసిందే. అనంతరం గత రెండు రోజులుగా సమావేశం వాయిదా పడుతూ, చివరకు సచివాలయంలో సమావేశం జరిగింది.అయితే, టీజీఈ జేఏసీ ప్రధానంగా లేవనెత్తిన నాలుగు డిమాండ్లలో ఏ ఒక్క అంశంపైనా స్పష్టమైన కాలపరిమితితో కూడిన నిర్ణయం వెలువడలేదని టీజీజేఏసీ నాయకులు తెలిపారు. సమావేశం జరిగిన తీరు పై టీజీజాక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది సమావేశంలో ప్రభుత్వప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు దసరాకు ఒక డీఏ,ఉగాదికి మరో డీఏ ఇస్తామని, అయితే దీనిని కేబినెట్‌కు ప్రతిపాదిస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు:నెలకు గతంలో లాగ ?2,000 కోట్ల విలువైన పెండింగ్ బిల్లులు చెల్లించాలని టీజీ ఈ జేఏసీ కోరగా, నెలకు ప్రస్తుతం చెల్లిస్తున్న సుమారు రూ 1,000 కోట్ల మేర మాత్రమే చెల్లింపులు చేయగలమని ప్రభుత్వం తెలిపింది.పి ఆర్ సీ నివేదిక ఈ రోజు వరకు తెప్పించకుండా ఒకటి లేదా రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, అనంతరం రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం దాట వేసే ప్రయత్నం చేసింద ఒపీ ఎస్, సీ పి ఎస్ పి కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ, కమిటీ ఏర్పాటుకు లేదా నివేదికకు ఎలాంటి కాలపరిమితిని వెల్లడించలేదు. కమిటీని ఏర్పాటు చేయలేదు ముఖ్యంగా 01-09-2004 నాటికి నియమితులైన ఉద్యోగుల విషయంలో కూడా స్పష్టత ఇవ్వలేదు.ఈ అంశాలపై నేడు జరిగిన సమావేశంలో స్పష్టమైన నిర్ణయం, లేదా కాలపరిమితి లేకపోవడంతో ప్రభుత్వంతో జరిగిన



చర్చలు విఫలమైనట్లుగా భావిస్తున్నామని టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు తెలిపారు.వీటి పైన తదుపరి కార్యాచరణ పై టీజీ ఈ జెఏసీ నిర్ణయం తీసుకోనుంది. దీనిపై చర్చించేందుకు గురువారం టీజీజేఏసీ ఆధ్వర్యంలో అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో రాష్ట్ర స్థాయి అత్యవసర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని టీజీ ఈ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

# అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

డిచ్ పల్లి, బతుకమ్మ :ఖమ్మం పట్టణంలో ఈనెల 28,29,30 తేదీల్లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం 4 వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏ ఐ కే ఎం ఎస్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి కోరారు.బుధవారం డిచ్ పల్లి మండల కేంద్రంలో మార్కెట్లో మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతాంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని , కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారు , మహాసభలలో రైతన్న సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించు కుంటామని తెలిపారు, మొదటి



రోజు వేలాది మంది రైతులతో భారీ ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని, రెండు రోజులు ప్రతినిధుల సభలు జరుగుతాయని తెలిపారు. ఈ



ప్రచార కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భూమన్న జేపీ గంగాధర్,జి.రమేష్, బన్సీ,గంగాధర్,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంను గర్భినులలకు, బాలింతలు తప్పక తీసుకోవాలి

**కౌన్సిలర్ నీలం రవి**

భీమ్ గల్, బతుకమ్మ :గర్భిణీ స్త్రీలు, బాలింతలు విధిగా, తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని కౌన్సిలర్ నీలం రవి సూచించారు. మున్సిపల్ ఆఫీస్ లో "పౌష్టికాహారం – ఆరోగ్యకరమైన కుటుంబం –బలమైన సమాజం" అనే సందేశంతో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణి స్వామి, విశిష్ట అతిథిగా కౌన్సిలర్ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నీలం రవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకో వాలని, అంగన్‌వాడీ సేవలను ప్రతి ఒక్కరూ వినియో గించుకోవాలని కోరారు.ముఖ్యంగా శరీరానికి బలాన్ని అందించే జొన్నలు, సజ్జలు, ఇతర మిల్లెట్స్ వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. అలాగే ఏ సీజన్‌లో లభించే పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను ఆ సీజన్‌లో తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జేజే నర్సయ్య, కౌన్సిలర్ బొదిరే నర్సయ్య, ఐసీ డీఎస్ ఏసీడీపీఓ జ్యోతి , సూపర్వైజర్ శారద, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

